13–3–1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి :63 సంచిక :11 విడిప్రతి : రు. 1.50 లు

Regd. No. H.N.L. 18

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

ఉచిత చక్కెర వ్యాధి శిబిరం

నెల్లూరు రోటరీ క్లబ్ వారిచే, రోటరీ క్లబ్ ఆవరణలో ఆర్‌టిసి బస్టాండు ప్రక్కన, సర్వోదయ కాలేజి ఎదురుగా చక్కెర వ్యాధి నిపుణులు

డా. అనిల్ కుమార్ రెడ్డి గారిచే

22.3.92 ఆదివారం ఉదయం 9.00 గంటలకు ఉచితంగా చక్కెర వ్యాధి శిబిరం నిర్వహించబడును

రొటేరియన్. డి.సి. హరిబాబు, నెల్లూరు
ఫోన్. 23649

సినిమా యుగళగీతం! | రాజకీయ మంగళ గీతమైంది! | చివరకు షూటింగ్‌లే గతా?

# ఢిల్లీ చీలిక రాజధాని చేరనుందా?

తెలుగుదేశం పార్టీలో ముసలం పుట్టింది. ఎన్టీ రామారావు నాయకత్వానికి దెబ్బతగిలింది; పార్టీ నిలువునా రెండుగా చీలిపోయింది; ప్రజలలో, కార్యకర్తలలో చులకనై పోయింది; నేషనల్ ఫ్రంట్ నాయకుల ఎదుట పరువు పోయింది. ఆంధ్రుల ఆత్మగౌరవం సంగతవతల పెట్టండి – ఢిల్లీ నడివీధుల్లో ఎన్టీరామారావు అభిజాత్యం అవమానాల పాలైంది.

నాయకుడి పట్ల విధేయతకు, ఐక్యతకు, క్రమశిక్షణకు పేరు పొందిన పార్టీలో ఒక్కటంటే ఒక్కవారంలో ఎంత మార్పు ? ఉరుములేని పిడుగువలె, తుఫాన్ లేని ఉప్పెన వలె ఒక్కసారిగా 'విప్లవం' ముంచుకొని వచ్చింది; తిరుగు బాటు జెండా రెపరెపలాడింది; ధిక్కారము సైచలేని నాయకుడికి దిమ్మతిరిగింది.

13 మంది ఎమ్పీలలో 8 మందిని ఏ మాత్రం సందడి లేకుండా తనతో తీసుక వెళ్లగలుగుతాడని భూపతి రాజు విజయకుమార రాజును చూసిన వారెవరూ అనుకోరు. అసలు నిన్న మొన్నటి వరకు ఆయన్ను ఎరిగిన వారెవరూ ఆయనలో అంతటి అగ్నిపర్వతాలు రగుల్కొంటున్నాయని ఎవరూ కలకూడా కనలేదు. విజయ కుమార రాజు 'పివికి పరిచితుడని మాత్రం అందరికీ తెలుసు. అయినా ఎన్టిఆర్ ఆయన్ను, ఉపేంద్రను కాదని, తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడిని చేశారు. తన పార్టీలో తనను కాదని పోయే వారెవరూ వుండర్లని ఎన్టిఆర్ నమ్మకం. అందువల్లే ఆయన పివి ప్రభుత్వానికి

**ఎన్టీఆర్‌కు నిర్వేదం తప్ప మరేదీ మిగల లేదు!**

వ్యతిరేకంగా, నేషనల్ ఫ్రంట్ నాయకులతో కలిసి, ఓట్ వేయడం తనకు ఇష్టం లేదని కుండబద్దలు కొట్టినట్లు చెప్పినా ఎవరూ పెద్ద సీరియస్‌గా పట్టించుకోలేదు. కాని భూపతి రాజు చెప్పినట్లే చేశారు – ఎన్టి రామారావు శ్రీ పివికి వ్యతిరేకంగా ఓటు వేయమని ఆదేశించినా, తాను ధిక్కరించడమే గాక, తన తోటి మరి ఎనిమిది మంది ఎమ్పీలు ఓటింగ్‌లో పాల్గొనకుండా చేశారు. తమాషా ఏమిటంటే, వీరిలో అధిక సంఖ్యాకులు ఎన్టిఆర్‌కు సన్నిహితులు; ధన వంతులు; బోళ్ల బుల్లిరామయ్యకు, ఎన్టిఆర్‌కు రాజకీయేతర సంబంధాలూ వున్నాయి. అయినా పార్టీని ధిక్కరించడానికి వారు వెనుకాడ లేదంటే, భూపతి రాజు శక్తి సామర్థ్యాలెంత గొప్పవో అర్థం చేసుకోవచ్చు.

ఢిల్లోలోని తమ పార్టీలో అంతటి సాగరమథనం జరుగుతుంటే ఎన్టిఆర్‌కాని, ఇతర నాయకులు కాని, ఏ మాత్రం పసిగట్టలేక పోయారు. కార్యకర్తలు, నాయకులతో పార్టీకి ఎంతటి దూరం ఏర్పడింది దీనివల్ల అర్థమౌతుంది. ఒక అల్లుడు, డాక్టర్ వెంకటేశ్వర రావు ఢిల్లీలోనే వున్నా చివరి క్షణం వరకు అంధకారంలో వుండిపోయారు. పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌కు 9 మంది గైర్ హాజరైనారు. పదమూడు మందిలో 9 మంది తిరుగుబాటు అంటే – 70 శాతం – పార్టీ పతనమై పోయినట్లే లెక్క.

అయితే ఈ దశలోనూ

కొరవ 7 పేజిలో

NELLORE CENTRAL SCHOOL
NCS
DISCIPLINE DUTY DEVOTION
NELLORE

ESTD: 1983
PHONES: 23578, 26648

NCS COACHING INSTITUTE

రోహిణీనగర్, ముత్తుకూరు రోడ్, నెల్లూరు – 524 004.

జూనియర్ ఇంటర్ పరీక్షలు వ్రాసే విద్యార్థులకు
14.2.92 తేది నుండి శిక్షణ తరగతులు ప్రారంభం

PRE-EAMCET

45 రోజులు శిక్షణ. హాస్టల్ వసతి. నెల్లూరు టౌన్‌లోని బాలికలకు ప్రత్యేక బస్ సౌకర్యము. సురక్షితులైన అధ్యాపకులచే జూనియర్ ఇంటర్ సిలబస్‌ను రివైజ్ చేస్తూ EAMCET - 93 దృష్టిలో నుంచుకొని లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ మరియు జువాలజీలలో అత్యుత్తమ శిక్షణ. వివరాలకు 10.4.92 లోగా దయచేసి NCS ఆఫీసు నందు సంప్రదించండి.

NCS RESIDENTIAL JUNIOR COLLEGE

ROHINI NAGAR, NELLORE – 524 004. ✆ : 23538, 26648

ఇతర కళాశాలలయందు జూనియర్ ఇంటర్ చదివిన విద్యార్థుల సౌకర్యార్థం మా కళాశాలలో సీనియర్ ఇంటర్‌నకు ప్రవేశము కలదు.

నెల్లూరు పట్టణములో నివశించు విద్యార్థులకు సెమి – రెసిడెన్షియల్ వసతి కలదు.

Senior Inter క్లాసులు 1.5.92 నుండి ప్రారంభమగును.

M.P.C., Bi.P.C. Groups, English & తెలుగు మీడియమ్స్.

కె.ఎస్. రావు
కరస్పాండెంట్



కవిత్రయ జయంతులలో సన్మానం అందుకుంటున్న డాక్టర్ ఆనందారామం, పప్పు వేణుగోపాలరావు, డాక్టర్ కొండ్రెడ్డి నరసింహారెడ్డి, చిత్రంలో ఆ చివర డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, ఈ మొదలు పి.వి. రమణారెడ్డి

# డి.కె.డబ్ల్యు కాలేజి హాస్టలుకు వందగదులు నిర్మిస్తారట మంత్రి!

డి.కె.డబ్ల్యు కాలేజికి వందగదుల హాస్టల్ నిర్మించాలని మంత్రి జానకిరాం నిర్ణయించారు. ఇది ఆయనంతటే ఆయనగా ఎవరూ అడగకుండా స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయం. కాలేజీ నిర్వాహకులు హాస్టల్ సీట్లు రద్దీ వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వున్న గదులలో విద్యార్థినులకు చదువు సాకులకు కల్గుతున్న ఆటంకాలు, హాస్టల్ సీటు దొరకక గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎందరో ఆడపిల్లలు కాలేజి చదువు మానివేసే పరిస్థితి ఏర్పడడంపై కలెక్టర్ శ్రీ.కె.రాజా మంత్రికి ప్రైవేటు సంభాషణలో వివరించిన మీదట మంత్రిగారు ఈ నిర్ణయానికి వచ్చినట్లున్నారు.

పూర్తిగా విరాళాలతో ఈ అదనపు హాస్టల్ నిర్మించాలని సంకల్పం. జానకిరాం స్వంతంగా లక్షరూపాయల విరాళం ప్రకటించారు. అక్కడే వుండిన ఎమ్మెల్యే శ్రీ జె.కె.రెడ్డి ఒక గది తన ఖర్చుతో కట్టిస్తానని చెప్పె, బతిమలాడి, రెండింటికి వాగ్దానం తీసుకున్నాడు. అదే ప్రకారం ఇతర దాతల నుంచి కూడా విరాళాలు సేకరించి వచ్చే ఏప్రిల్ నాటికి ప్రారంభోత్సవం జరిపించాలని జానకి రాం ప్రయత్నం.

ముదావహమైన కార్యక్రమం ఇది. నెల్లూరు జిల్లాలో ఆడ పిల్లలలో

**సింహాపురి**

ఉన్నత విద్య పట్ల ఆసక్తిని, అవకాశాన్ని కల్పించింది డి.కె.కాలేజి. ఐదవ తరగతో, పదవ తరగతో చదువుమాని ఇళ్ళలో కూర్చునే పల్లెటూరి రైతు కుటుంబములో స్త్రీలు డిగ్రీల వరకు చదువుకోడానికి ఆ కాలేజీయే కారణం. నర్రవాడ, కుల్లూరు వంటి ప్రదేశాలలో సైతం కాలేజీలు వచ్చినా ఇంకా డి.కె. కాలేజి ప్రాధాన్యత తగ్గలేదు. రైతులు తమ పిల్లలను చదివించడానికి మొదట ప్రాధాన్యత ఇచ్చేది దీనికే! అయితే రద్దీ పెరగడం వల్ల కాలేజీలో సీటు దొరికినా హాస్టల్‌లో దొరకడం లేదు. జె.కె.రెడ్డి, కలెక్టర్ బంగళా ప్రక్కన నిర్మింపజేసిన హాస్టల్ సైతం ఈ రద్దీని తట్టుకోలేకపోతున్నది. ఎందరో విద్యార్థినులు పాపం నిరాశతో చదువు మాని ఇళ్ళకు వెళ్ళి పోతున్నారు. ఈ పరిస్థితులలో అక్కడ 100 గదుల హాస్టల్ నిర్మించడమంటె జిల్లాలోని విద్యార్థినులందరికీ మహోపకారం చేయడమౌతుంది. కనీసం ఏటా రెండు వందల మందికి కాలేజి చదువు కొనసాగించే అవకాశం లభిస్తుంది.

కొరవ 10 పేజిలో



నెల్లూరు సెంట్రల్ స్కూలు వార్షికోత్సవ సందర్భంలో ట్రంకు రోడ్డులో మారుతి కారు సునాయాసంగా నడిపి 'షార్' ఇంజనీరు వై హర్షవర్ధన్ నుండి బహుమతినందుకుంటున్న బుడతడు (వయస్సు ఐదేళ్లు) దినేష్ ఎ రజని.. ఎడమ వైపు బాలుడు నడిపిన కారు, ఆ ప్రక్కన సెంట్రల్ స్కూలు కరస్పాండెంటు కె. ఎస్. రావు.

## సణుగుడు

### ఒక్క ఇంటి కోసం ఒక్క కిలో మీటరు ట్యూబు లైట్లు!

జిల్లామంత్రి శ్రీ జానకి రాం మొన్న 8వ తేది తన నూతన అతిథి గృహ ప్రాంగణంలో కమ్మటి విందు చేశాడు. నిజం చెప్పొద్దూ– నామటుకు నాకు రాజకీయ వాదులు ఏదో ఒక స్వార్థం లేకుండా ఏపనైనా చేస్తారంటే నమ్మబుద్ధి కాదు. పార్టీ, వర్గ, స్థాయీ విభేదాలు లేకుండా భారతీయ రాజకీయ వాదులందరి పట్లా నాకుండే సదాభిప్రాయం ఇదే. నాకే కాదు– పత్రికలు చదివే ఏ పౌరుడికైనా రాజకీయ వాదుల పట్ల ఇంతకంటే మంచి అభిప్రాయం వుండివుంటే ఆ పౌరుడి మానసిక స్థితి పట్ల ఆందోళన ప్రకటించవలసి వుంటుంది; వీరైతే చందాలేసుకొని విశాఖపట్నం పంపినా మేలే! గోల్డ్‌ఫ్లాక్ కామ్రేడ్‌లు, స్కాచ్‌విస్కీ సోషలిస్టులు, దొంగ కాంట్రాక్టుల కాంగ్రెసీయులు, నాటుసారా నాయకమ్మన్యులు, భజరంగ్‌భళి బిజెపి కపట సన్యాసులు, ఫోర్జరీ లోఫార్సుల జనతాదళీయునిత్యం మన ఎదుట పేరిగాడి దర్బారులు నిర్వహిస్తున్నప్పుడు, మన కళ్ళలో దుమ్ముకొట్టి పదవులు, పర్మిటులు పంచుకుంటున్నప్పుడు రాజకీయవాదుల పట్ల విశ్వాసం ఎట్లా కల్గుతుంది చెప్పండి!

జానకిరాం విందును ఈ ''జాండిస్‌కళ్ళ''తో చూడకుండా వుండడం నా వల్ల కాలేదు. ఇందులో 'రియల్ ఎస్టేట్' ప్రచారోద్దేశ్యమేదైనా వుందా అన్న సందేహం మొదట కల్గింది. కాని అప్పటికే ప్లాట్లన్నీ అమ్ముడుపోయాయని, తిన్నింటి వాసాలు లెక్కపెట్టే పాడు బుద్ధి మాని, పెట్టింది తిని గమ్మున పొమ్మని ఒక జానకిరామ భక్తుడు హితవు పల్కాడు. ఇందులో వాస్తవమెంత వుందో తర్వాత విచారించి చెప్తాను.

ఊరికి ఉత్తరాన ఏడేడు సముద్రాల అవతల ఏడు మర్రి చెట్లుండే ద్వీపంలో రాజుగారో రాక్షసుల వారో మోజుపడి కట్టించుకున్న ఒంటి స్తంభం మేడవలె వుంది మంత్రిగారి గెస్టుహౌస్; అయ్యప్ప స్వామి

**డోలేంద్ర**

దేవాలయం నుంచి ఆ అతిథి భవనం వరకు ఇంకొక్క ఇల్లుంటే ఒట్టు. కాని ఉడ్ కాంప్లెక్స్ నుంచి ఆ భవనం వరకు ఒక కిలోమీటరు పొడవునా విద్యుద్దీపాలు ధగధగ వెలుగుతున్నాయి. వరల్డ్ బ్యాంక్ స్టాండర్డ్‌తో మెటల్ రోడ్డు వేసి వుంది. ఏడాదికొక రాత్రయినా మంత్రిగారు ఆ భవనంలో బస చేస్తారని భావించలేము. నరసంచారం లేని ఆ ప్రాంతానికి అన్ని లైట్లు, అంత రోడ్డు అవసరమా ? మంత్రి గారైనా ఈ సౌకర్యం అడిగివుంటారని అనుకోను ; మునిసిపాలిటీ కూడా లైట్లు వెలిగించలేదట. విద్యుత్ శాఖీయులు మంత్రిగారి పట్ల తమ భక్తి ప్రపత్తులను, వినయ విధే తలను చాటు కోవడానికి మునిసిపాలిటీ బిల్లి కాణీ డబ్బు కట్టకపోయినా, పరుగులు పెట్టి స్తంభాలు పాతి, తీగలు లాగి, దీపాలు వెలిగించినట్లున్నారు.

అధికారంలో వున్నవారి పట్ల అధికారులలోని ఈ దిగజారుడు ప్రవర్తనే రాజకీయ వాదులను వాచ్చెడుస్తున్నది.

**జమీన్‌రైతు**
సంవత్సర చందా రూ.75/-
అర్ధ సంవత్సర చందా రూ. 40

**విజయ వక్కపొడి**

ట్రంకు రోడ్డు - నెల్లూరు

మా వద్ద విజయ
మ్యారేజ్ స్పెషల్ వక్కపొడి
500, 200 grams
ప్యాకింగ్‌లో లభించును




అన్ని శుభసందర్భములకు
ARCHIES వారి గ్రీటింగ్ కార్డులు,
అందమైన ఫ్యాన్సీ లెటర్ ప్యాడ్స్,
ఫోటో ఆల్బమ్స్, ఆటోగ్రాఫ్స్
మరియు రంగు రంగుల స్టిక్కర్లు
మావద్ద లభించును.



**దిపెన్ కార్నర్** ట్రంకురోడ్డు, నెల్లూరు.

# ఎన్ని కుప్పిగంతులు వేసినా పిసిసి గల్లంతైంది!

హనుమంతుడి ముందు కుప్పిగంతులు వెల్లవేంటారు? కాని సాక్షాత్తు హనుమంతుడే ముఖ్యమంత్రి జనార్ధన రెడ్డి ముందు కుప్పిగంతులు వేయటంలో దారుణంగా విఫలమైనాడు. జనార్ధన రెడ్డి తన తోకకు పెట్టిన నిప్పుతో లంకా దహనం చేసేస్తానని ప్రగల్భాలు పలికిన హనుమంతరావు తన వే. తన వళ్లే కాల్చుకొని, గాయలకు చికిత్స చేసే వారు కూడా లేక మంచం పట్టేశాడు.

**రాజ్యసభ సీటుతో కళ్ల నీళ్లుతుడిచారు!**

ఏమైనా హనుమంతరావుకు జరిగింది మాత్రం ఘోర పరాభవం! ముఖ్యమంత్రి తో పేచీ పెట్టుకొని, పిసిసి అధ్యక్షుడుగా ఆయన్ను అరకాటంలో పెట్టి, నంద్యాలలో అయితే ఏకంగా నోటి కొచ్చినట్లు తిట్టి,

**అసమ్మతికి దిమ్మతిరిగే ఎదురుదెబ్బ**

సంస్థాగత ఎన్నికలలో జనార్ధన రెడ్డి అనుచరులన్న వారందరికీ కనీసం ఓటు కూడా లేకుండా చేసి, డెలిగేట్ల ఎంపికలో మానసిక చిత్రహింస పెట్టి ముఖ్యమంత్రిని సవాల్ చేసిన హనుమంత రావు చివరకు కళ్ల నీళ్లతో గాంధీ భవన్ నుంచి నిష్క్రమించారు రాజ్యసభ సీటు కళ్ల నీళ్లు తుడవడానికి ఇచ్చిందే!

హనుమంత రావు ఎంతగా బీరాలు పల్కినప్పటికీ, అతణ్ణి పిసిసి పీఠం ఎక్కనివ్వేదే లేదని జనార్ధన రెడ్డి మొదటి నుంచి గట్టి పట్టుదలతో వుండినాడు. హనుమంతరావు తరచు ఢిల్లీకి వెళ్లి వెళ్లిప్రతిసారి వారం రోజులు మకాం పెట్టి, చెప్పాల్సిన వారి కందరికీ గంటల పర్యంతం తన గోడు విన్పించి, సానుభూతి సంపాదించి, సానుకూలపరచుకొని రావటం; జనార్ధన రెడ్డి ఆ గోడు విన్న వారందరికీ టెలిఫోన్ ద్వారా చెవిలో మంత్రం వూది మొత్తం తలక్రిందులు చేయటం – ఈ రాజకీయ జూదం మూడు నెలల పాటు నిరవధికంగా సాగింది. చిట్టచివరకు పివి ముఖ్యమంత్రి పక్షమే వహించాడు. మారిపోకు పోతూపోతూ, హనుమంతరావును పిల్చి, చెప్పినట్లు వింటే రాజ్యసభ సీటు దొరుకుతుంది, కాదంటే హైదరాబాద్‌లోని వ్యాయామ

**ముఖ్యమంత్రి మరింత బల పడిపోయాడు**

శాలలు నడుపుకుంటూ కాలక్షేపం చేయమని తేల్చి చెప్పాడట. కళ్లనీళ్లు వొక్కొ తడిపాయే తప్ప, పివి మనసును కరిగించలేదు. ముఖ్యమంత్రి విసిరిన పాచికలు ప్రధానిని హిప్నటైజ్ చేసేశాయి.

కొరవ 7 పేజిలో


నెల్లూరు టౌన్‌లో

**330అంకణముల స్థలం**

నెల్లూరు టౌన్ సెంటర్లో, వెంకటేశ్వరా టాకీస్ వున్న స్థలం –ఫ్లాట్స్ అపార్టుమెంట్స్ – లాడ్జీలు – కోచింగ్ సెంటర్లు, నర్సింగ్ హోమ్సుకు అనువైన 330అంకణముల స్థలం అమ్మబడును.

సంప్రదించండి ఫోన్ నెం : 25148
నూనె సాయినాద్, లక్ష్మీపురం నెల్లూరు - 2



**వంశీ కోచింగ్ సెంటర్ & రెసిడెన్షియల్ హై స్కూల్**

పోస్టాఫీసు దగ్గర, 16/2780, రామలింగాపురం, నెల్లూరు – 3

పాలిటెక్నిక్ & APRJC ఎంట్రెన్స్ పరీక్షలకు
తెలుగు & ఇంగ్లీషు మీడియంలో అత్యుత్తమ శిక్షణ

గత సంవత్సరం మా దగ్గర శిక్షణ పొందిన
25 మందికి 19 ర్యాంకులు

సీటు గ్యారంటీ ఇన్‌టెన్సివ్ కోచింగ్
బాలబాలికలకు ప్రత్యేక హాస్టలు వసతి


Classes Starts on: 1st Batch: 25.3.92 2nd Batch: 28.3.92
3rd Batch: 8.4.92 4th Batch: 15.4.92

SV ads

చౌదరి, కరెస్పాండెంటు



**6 వ వార్షికోత్సవము**



సప్తమ జన్మదిన సమయంలో
సింహపురీయులందరికీ శుభాభినందనలు!

మార్చి 12 తేది
మా జన్మదినం

ఆరు సంవత్సరాలు
నెల్లూరీయుల
ఆతిథ్య సేవలో
గడిపి ఈ దినం
సప్తమ వత్సరంలోకి
అడుగిడుతున్నాం!
మధ్యతరగతీయులకు
జేబు బరువు తగ్గకుండా
ఇంటిని తలపింప జేసే
హోటల్ వసతి
కల్పించడంలో మా
కృషి సఫలమైందనే
మా నమ్మకం
ఇంత కంటే మంచి సేవ
మీకు చేయడానికి
పునరంకితమౌతున్నాం!

**హోటల్ స్వాగత్**

ఎయిర్ కండిషన్డ్ లాడ్జి
గువ్వల వెంకట సుబ్బారెడ్డి కాంప్లెక్స్
జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డు, నెల్లూరు – 3
ఫోన్స్ : 27196, 27197, 27198
గువ్వల శ్రీనివాసులు రెడ్డి, గువ్వల సుధాకరరెడ్డి
మేనేజింగ్ పార్టనర్స్


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Books Pvt. Ltd. Nellore